క్లుప్తంగా

ఐక్యతకు ప్రతీక రంజాన్



శ్రీకాళహస్తి : ముస్లింలు రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, శాంతి, సౌభ్రాతృత్వం వికసించాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ అంటే ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం పెళ్లిళ్లకు మేనమామ సాంగ్యం ఇచ్చి వారికి తాను ఆత్మీయుడుగా సేవ చేస్తున్నానని మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు.

30లోపు పన్ను చెల్లిస్తే రాయితీ



రమేష్‌బాబు, కమిషనర్

శ్రీకాళహస్తి: మొదటి, రెండవ ఆర్థిక సంవత్సరానికి(2024-25) సంబంధించి ఇంటిపన్నులు, ఖాళీజాగా పన్నుల బకాయిలు ఈనెల 30వ తేదీ లోపు ఏకమొత్తంలో చెల్లించి 5శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పన్నులు చెల్లించేందుకు పట్టణంలోని 22 సచివాలయాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కూడా ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు సకాలంలో పన్ను చెల్లించి 5 శాతం రాయితీని పొంది, పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం



విరాళం అందిస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

ఏర్పేడు: మండలంలోని మాధవమాల ఎస్సీ కాలనీ శ్రీగంగమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు పవిత్రారెడ్డి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. ఎస్సీకాలనీ వాసులు విరాళాలు సేకరించి నూతనంగా గంగమ్మ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల గ్రామస్తులు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని విరాళం అందించాలని కోరారు. ఎమ్మెల్యే సూచనల మేరకు శ్రీవాణిరెడ్డి శ్రీకాళహస్తిలోని తమ ఇంటి వద్ద రూ.50 వేలు నగదును అందించారు. వైఎస్సార్ సీపీ మండల ప్రధా న కార్యదర్శి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ సయ్యద్ కరీముల్లా, సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి జాగ్రత్తలు పాటించాలి

బుచ్చినాయుడుకండ్రిగ: ఎండ వేడిమి విపరీతంగా ఉందని, వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి దివాకర్ బాబు తెలిపారు. బుధవారం మండలంలోని ఆలత్తూరు గ్రామంలో వడదెబ్బ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఉదయం 10 లోపు సాయంత్రం 5 గంటల తర్వాత పనులు చేసుకోవాలన్నారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు గొడుగు, కాటన్ వస్త్రాలు, నీరు అధికంగా తాగాలని తెలిపారు. కొబ్బరినీళ్లు, మజ్జిగ, గంజి, జావ లాంటి పానీయాలు తాగాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. సీహెచ్ఓ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గం



సదాశివరెడ్డి(చైర్మన్)



బాబు(సెక్రటరీ)

రేణిగుంట: రేణిగుంట సీఆర్ఎస్ బ్రాంచి సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. యూనియన్ బ్రాంచ్ చైర్మన్‌గా సదాశివరెడ్డి, సెక్రటరీగా కె.బాబు, కోశాధికారిగా మునికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైల్వే కార్మికుల సమస్యలపై యూనియన్ తరఫున ముందుండి పోరాటాలు చేసి అండగా నిలుస్తామన్నారు. ఇప్పటికే రైల్వే మజ్దూర్ యూనియన్ అనేక పోరాటాలు చేసి, ఉద్యోగుల సంక్షేమం కోసం ఎన్నో సాధించుకున్నట్లు వివరించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. యూనియన్ నాయకులు మునిరాధ, హెన్రీ పాల్, చంద్రశేఖర్, చంద్రనాయక్, తిలక్ కుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 7.848 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం 7.848 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 270 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 25 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో అశేష జనంతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



గజమాలతో పార్టీ శ్రేణుల జేజేలు



నేను లోకల్.. మీకు అండగా ఉంటా..!

శ్రీకాళహస్తి పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి జనం జేజేలు పలికారు. మేము సైతం అంటూ జగనన్న కోసం.. మధన్న కోసం అంటూ ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా బుధవారం ఒకటి నుంచి 5వ వార్డు వరకు ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా ఆత్మీయ స్వాగతం లభించింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి శ్రీకాళహస్తిలో కార్యాలయం ఏర్పాటు చేసి అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. 30 ఏళ్లలో బొజ్జల కుటుంబం చేయలేని అభివృద్ధిని చేసి చూపించినట్లు పేర్కొన్నారు. తాను లోకల్ అని, మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



ఎమ్మెల్యేకు హారతులతో మహిళల స్వాగతం

జనరంజక పాలనకే జనం మద్దతు



ఎల్ఎన్ కండ్రిగ ప్రచారంలో బియ్యపు శ్రీవాణిరెడ్డి

రేణిగుంట: ఏ గ్రామానికి వెళ్లినా ముఖ్యమంత్రి జగనన్న అందించిన పథకాలతో తామంతా సంతోషంగా ఉన్నామని, జగనన్న జనరంజక పాలనకే తమ మద్దతని ప్రజలు చెబుతున్నారని ఎమ్మెల్యే బి య్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. మండలంలోని కృష్ణాపురం పంచాయతీ దిగువ మల్లవరం, అరంధతివాడ, ఎల్ఎన్ కండ్రిగ, ఎస్‌యూపురం, దళితవాడ, నాయుడు ఇండ్లు గ్రా మాల్లో ఆమె బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా మహిళలు ఆమెకు కర్పూర హారతులు పడుతూ నీరాజనాలు పలికారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నా యా..? అని ఆమె ఆరా తీశారు. పథకాల లబ్ధితో ఆర్థికంగా బాగున్నట్లు లబ్ధిదారులు తెలిపారు. ఆమె మాట్లాడుతూ 30 ఏళ్లలో లేని విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. రాజకీయాలు, వర్గాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ స భ్యురాలు సంధ్యారాణి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్,యోగేశ్వరరెడ్డి, సర్పంచ్ ముద్దురాయులు, ఆవుల మునివెంకట్రామిరెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, నగేషం, ఎంపీటీసీ సభ్యురాలు బంగారమ్మ, నాయకులు రవి, వెంకటేశు, సుబ్బు, రాము, బద్రి, కుమార్, బాలాజీ, మునస్వామి, నందరాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

68 మందికి వైద్య పరీక్షలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలకేంద్రంలోని ఎస్‌వీఆర్ కాలేజీ ఆవరణలో బుధవారం తిరుపతి లలితమ్మ డయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. తిరుపతి టాటా క్యాన్సర్ ఆస్పత్రి డాక్టర్ వెంకన్నబాబు 68 మందికి వ్యాధి నిర్ధారణ రక్త పరీక్షలు చేశారు. యోగగురువు సురేష్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దు

బుచ్చినాయుడుకండ్రిగ: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధుల్లో అలసత్వం వద్దని తహసీల్దారు పటాన్ మహ్మద్ అలీఖాన్ తెలిపారు. ఆయన బుధవారం కార్యాలయంలో ఎన్నికల కసరత్తు, ఓటరు లిస్టుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నిసార్లు ఎన్నికల విధులు నిర్వర్తించినప్పటికీ, ప్రతిసారి కొత్తగానే ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో గొడవలను సృష్టించే వారిని గుర్తించి పోలీసులకు బైండోవర్ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఫోన్ నంబర్లు తప్పనిసరిగా రాయించాలని తెలిపారు. డీటీ చంద్రబాబునాయుడు పాల్గొన్నారు.

ఏర్పేడులో ట్రాక్టర్ చోరీ

ఏర్పేడు: ఐఐటీకి సమీపంలోని ఓపెట్రోలు బంకు వద్ద ట్రాక్టర్ చోరీ జరిగింది. సీఐ శ్రీరామ శ్రీనివాసులు కథనం..ఏర్పేడు కమ్మవీధికి చెందిన రైతు చౌదరికి ఏపీ04బీకే1624 నంబరు జాన్‌డీర్ ట్రాక్టర్ ఉంది. ఈనెల 8 తేదీ రాత్రి ఐఐటీ సమీపంలోని ఓ పెట్రోల్ బంక్ వద్ద ట్రాక్టర్‌ను పార్క్ చేశాడు. 9న ఉదయం వెళ్లి చూస్తే ట్రాక్టర్ లేదు. గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌ను అపహరించినట్లు బుధవారం బాధితుడు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. విచారణ చేస్తున్నట్లు సీఐ శ్రీరామశ్రీనివాసులు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

బుచ్చినాయుడుకండ్రిగ: క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు, శారీరక దృఢత్వం లభిస్తుందని వైఎస్సార్ సీపీ నాయకుడు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు యనమల ప్రసాద్‌పాల్ తెలిపారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా స్థాయిలో వాలీబాల్‌లో ప్రతిభ కనపరచిన ఆలత్తూరు యువకులకు బుధవారం ఆయన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిందని తెలిపారు. క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నాయకులు సాయినాయుడు, జ్ఞానకుమార్, చంద్రారెడ్డి, చెంచమ్మ, మోహన్, భాస్కర్, ఉదయ్‌కుమార్, యూత్ నాయకుడు వెంకటేష్, హేమంత్ పాల్గొన్నారు.

9మంది వలంటీర్ల రాజీనామా

- బాబు రూ.10 వేలు ఇస్తామంటే నమ్మే పరిస్థితి లేదు
- జగనన్న విజయం కోసం పనిచేస్తాం



రాజీనామా పత్రాలు చూపుతున్న వలంటీర్లు

రేణిగుంట: మండలంలోని గుత్తివారిపల్లి సచివాయల పరిధిలోని 9మంది గ్రామ వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. సచివాలయానికి చేరుకుని తమ రాజీనామా పత్రాలను గ్రామ కార్యదర్శి సుబ్బారెడ్డికి అందజేశారు. వలంటీర్లపై తొలి నుంచి కక్షకట్టి ఓ పథకం ప్రకారం వ్యక్తిత్వ హననం చేసేందుకు కుట్ర పన్నిన చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ ఎన్నికల సమయంలో మాటమార్చి వలంటీర్లపై ఎనలేని ప్రేమ నటిస్తున్నారని అన్నారు. చంద్రబాబునాయుడు రూ.10వేలు గౌరవ వేతనం ఇస్తానంటే నమ్మే పరిస్థితుల్లో రాష్ట్రంలోని వలంటీర్లు లేరని వారు స్పష్టం చేశారు. వలంటీర్లపై కపటప్రేమ గర్హనీయమన్నారు. తాము రాజీనామా చేసి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను, ఎమ్మెల్యేగా బియ్యపు మధుసూదన్‌రెడ్డిని, ఎంపీగా మద్దెల గురుమూర్తిని గెలిపించుకునేందుకు కృషి చేస్తామన్నారు.

దాసుడిపై దాశరథి



తిరుపతి కల్చరల్: శ్రీకోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై కొలువై తేజో విలాసంతో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు స్వామివారి గజవాహన సేవ వేడుకగా నిర్వహించారు.

సంక్షేమ పాలనకు మద్దతు పలకాలి



ప్రచారంలో నాయకులతో సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్

నారాయణవనం: సంక్షేమ పాలనతో ప్రతి కుటుంబానికి మంచిన చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి సీఎంను చేసేందుకు మద్దతు పలకాలని వైఎస్సార్ సీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ కోరారు. బుధవారం మండలంలోని పాలమంగళం ఉత్తరపుకండ్రిగ నుంచి ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పాలమంగళం ఉత్తరం, పాలమంగళం దక్షిణం, నైనారుకండ్రిగ పంచాయతీల్లో ప్రచారం కొనసాగింది. మహిళలు అడుగడుగునా పూలు చల్లుతూ, హారతులు పడుతూ ఆత్మీయ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం జగనన్న ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. పథకాల లబ్ధితో ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయ్యిందన్నారు. చంద్రబాబు పాలనలో ఏ పని చేసుకోవాలన్నా జన్మభూమి కమిటీ సభ్యుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఈ పరిస్థితి నుంచి ప్రజలకు సచివాలయ వ్యవస్థ ద్వారా గడప వద్దకే సేవలను తీసుకువచ్చిన ఘనత సీఎంగా జగనన్నకే దక్కుతుందని అన్నారు. సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ గురుమూర్తిని మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మండలమంతా జగనన్నతోనే..

రాష్ట్రంలో మంచి పాలన అదించిన జగనన్న వెనుకే అడుగులు వేస్తూ ఆయనను రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు వైఎస్సార్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాజేష్ పేర్కొన్నారు. ప్రచారంలో దళిత నాయకులు, ప్రజాప్రతినిధులందరూ పాల్గొన్నారు. పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శివశంకర్, సర్పంచ్‌లు సాయిరవి, ప్రేమలత, అమ్ములు, సుబ్రమణ్యంరెడ్డి, నాగూరు, గుణశేఖర్, ఎంపీటీసీ సభ్యులు దేశమ్మ, హారతి, రవి, పార్టీ నాయకులు అన్నాదొరై, రాజారెడ్డి, కన్నయ్య, కుందయ్య, మహేష్, బాలాజీరెడ్డి, వెంకటేష్, ఆరుముగం, అయ్యప్ప, చీరాలయ్య, అయ్యప్ప, రాజా, మనోహర్, మర్కండేయరెడ్డి తదితులు పాల్గొన్నారు.

అండగా నిలిచేవారినే ఆదరించండి



పథకాలను వివరిస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి



వడలు కాలుస్తున్న పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: నిత్యం ప్రజలతో మమేకమై, వారి సమస్యలను పరిష్కరిస్తున్న బియ్యపు మధుసూదన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే మరింతగా శ్రీకాళహస్తిని అభివృద్ధి చేస్తారని వైఎస్సార్ సీపీ రేణిగుంట ఇన్‌చార్జ్ పవిత్రా రెడ్డి కోరారు. మండలంలోని వేడాం పంచాయతీ చిన్న మిట్టకండ్రిగ, బీసీకాలనీ, పెద్దమిట్టకండ్రిగ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. జగనన్న పథకాల లబ్ధిని వివరించి, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిత్యం ప్రజల్లో ఉంటున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు అందుబాటులో ఉండి రూ.కోట్లు వెచ్చించి మందులు, గుడ్లు, ఆహార పదార్థాలు అందజేశారన్నారు. బొజ్జల కుటుంబం కరోనా కాలంలో హైదరాబాద్‌లో కూర్చుని ప్రజలను ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. నాలుగు సంవత్సరాలు కనబడకుండా ఎన్నికలకు ముందు వచ్చి ఓట్లు అడుగుతున్నారని, అలాంటి వారికి ఓటు వేస్తే సమస్యలను ప్రజలు హైదరాబాద్‌కు వెళ్లి చెప్పుకోవాల్సి వస్తుందని తెలిపారు. నాలుగున్నర ఏళ్లలో 30ఏళ్ల అభివృద్ధిని బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేసి చూపించారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు వయ్యాల కృష్ణారెడ్డి, భానుమూర్తి యాదవ్, రమణయ్య, మునిరత్నంరెడ్డి, చంద్రారెడ్డి, శివ, బాబు, మురుగారెడ్డి, అలిమేలయ్య, శ్రీనివాసు లు, వరదారెడ్డి, మురగారెడ్డి, అలయప్పరెడ్డి, మునస్వామి, శివారెడ్డి, దాము, చంద్ర, లక్ష్మణ్, రాజేష్, రవీంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురేంద్రయాదవ్, గంగిరెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.

ఈసీ నియమావళి పటిష్టంగా అమలు



బీఎల్‌ఓలు, వీఆర్‌ఓల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఓ నరసింహులు

సత్యవేడు: ఎన్నికల కమిషన్ నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేపీ నరసింహులు ఆదేశించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏఈఆర్‌ఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో బీఎల్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓల ప్రత్యేక సమావేశం జరిగింది. ఆర్‌ఓ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు నియమితులైన ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శించకూడదని, సూచించిన విధులను తూచా తప్పకుండా పాటించాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీలకు సంబంధించిన బ్యానర్లు, జెండాలు, పోస్టర్లు ఉన్నట్లయితే 48 గంటల్లోపు పూర్తి స్థాయిలో తొలగించాలని ఆదేశించారు. శిలా ఫలకాలకు ముసుగులు వేయించాలన్నారు. గ్రామ బీఎల్‌ఓలు ఏడు రకాల రిజిస్టర్లు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో పురుషులు, స్త్రీలు, జండర్ ఓటర్ల వివరాలు కచ్చితంగా ఉండాలని తెలిపారు. ఫారం 6కు సంబంధించి దరఖాస్తును తిరస్కరిస్తే వివరాలు సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, విద్యుత్, మౌలిక వసతులు కల్పించాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. 85 ఏళ్ల పైబడి నడవలేనివారు, పూర్తిస్థాయి దివ్యాంగులు ఉంటే గుర్తించి వివరాలు వెంటనే అందించాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంఈఓ కె.రవి, ఏఈఓ విశ్వనాథరాయలు, అంకౌంటింగ్ టీం అధికారి కుమారస్వామి, ఈఓపీఆర్డీ మునిరవికుమార్, వీవీటీం అధికారులు ఎస్.విమల, శివయ్య, కె.ప్రవీణ్‌కుమార్, వీఎస్‌టీ టీం అధికారులు పి.త్రివిక్రంరావ్, పి.వెంకటేశ్వర్లు, ఏ.గాయత్రి, శివబాల తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కోసం.. వైఎస్సార్ సీపీలోకి..



ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్‌తో వలంటీర్లు

నారాయణవనం: అర్హుల ఇళ్ల వద్దకే 57 నెలల పాటు సంక్షేమ పథకాలను, ప్రభుత్వ సేవలను అందించిన తాము నేటి నుంచి జగనన్న కోసం పనిచేస్తామని పాలమంగళం సచివాలయ వలంటీర్లు లోకేష్, భానుప్రకాష్, భాస్కర్ పేర్కొన్నారు. మార్చి 22న నారాయణవనంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, ఎంపీ గురుమూర్తితో కలిసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్న సభకు హాజరయ్యారని ఈ ముగ్గురినీ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. బుధవారం మండలంలోని పాలమంగళం ఉత్తరపు కండ్రిగలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నూకతోటి రాజేష్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి సమక్షంలో వారు వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్నను మరోసారి సీఎంను చేయడం కోసం తాము సైనికుల్లా పనిచేస్తామని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో పొందిన లబ్ధిని వివరించి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయించడం కోసం పనిచేస్తామన్నారు.

సర్పంచ్‌కు పితృ వియోగం

నారాయణవనం: వైఎస్సార్ సీపీ నాయకుడు, వెంకటకృష్ణాపాళ్యం సర్పంచ్ ధర్మలింగం తండ్రి వడివేలు(75) మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం రాత్రి తిరుపతిలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సమాచారం అందుకున్న సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు బుధవారం ఆగ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రంజాన్ ప్రార్థనలకు ఈద్గా ముస్తాబు



మైదానంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

రేణిగుంట: రేణిగుంట బాలికోన్నత పాఠశాల సమీపంలోని ఈద్గా మైదానం రంజాన్ ప్రార్థనలకు ముస్తాబైంది. గురువారం రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని ముస్లింలంతా ఇక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. వారి కోసం మత పెద్దలు, ముస్లిం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు రసూల్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఖదీర్ ఈద్గా మైదానం శుభ్రం చేయించి, చలువ పందిళ్లు వేయించారు.